

## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగివార్త న్యూస్ నెట్‌వర్క్

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోదీ నివాళి

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 13-02-2025 | సంపుటి : 15 | సంచిక : 206 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



## వీహెచ్‌కు 'పెద్ద'పీట!

- మండలి చైర్మన్‌గా అవకాశం?
- సీఎం రేవంత్ అనూహ్య నిర్ణయం
- టీకాంగ్రెస్ సీనియర్‌కు గుర్తింపు
- ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు సమాచారం

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న నేపథ్యం.స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు చేస్తున్న సీఎం మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి పెట్టారు. ఈ నెలాఖరున అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరగనున్న ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యతపై రాహుల్‌గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. ఈ క్రమంలో వీహెచ్‌కు కీలక పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. 14 నెలల పాలనతో పార్టీలో కొందరికే పదవులు దక్కాయి. చాలా మంది పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయమై ఢిల్లీకి కూడా లేఖలు వెళ్లాయి. దీంతో సీని యర్లకు గుర్తింపు ఇవ్వాలని రాహుల్‌గాంధీ సూచించారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ పదవుల భర్తీపై దృష్టి పెట్టారు. సీనియర్లకు ప్రాధాన్యం

మిగతా 2లో...

# బీఆర్ఎస్ యాక్షన్ ప్లాన్ షురూ!

- హరీష్ పాదయాత్రలో కేసీఆర్ కూడా!
- పార్టీకి మైలేజ్ తెచ్చే ప్రయత్నం
- సెటైర్లు వేయడంలో హరీశ్ ఫస్ట్
- క్యాడర్‌లో ఉత్సాహం నింపే వ్యూహం
- 130కి.మీ. పాదయాత్ర ఆలోచన
- పార్టీ చీఫ్‌ను ప్రకటించి

ఎన్నికలకు రెడీ అవ్వాలని బీజేపీ ప్లాన్!



**బ్యూరో చీఫ్- నీలగిరివార్త :**
అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవడమే కాకుం డా తమ నెక్ట్స్ టార్గెట్ తెలంగాణ అని చెప్ప డంతో తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ అలర్ట్ అయ్యింది. ఇప్పటి నుంచి బలమైన ప్రతిపక్షంగా నిలవకపోతే నెక్ట్స్ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గెలవడమో లేక బీజేపీ గెలవడమో జరిగితే అది తమకు బిగ్గెస్ట్ మైనస్ పాయింట్ అవుతుందని బీఆర్ ఎస్ వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే రైతుల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ కీలక నేత లను ప్రజల్లోకి దింపడం ద్వారా నిరంతరం పార్టీనీ, క్యాడర్‌నీ యాక్టివ్‌గా ఉంచినట్లు అవుతుందనే ఆలోచనకు వచ్చినట్లు తెలు స్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు త్వరలో పాదయాత్ర చెయ్యబోతున్నట్లు తెలుస్తోంది.

**పార్టీకి మైలేజ్ తెచ్చే ప్రయత్నంలో త్వరలోనే హరీశ్ పాదయాత్ర**

పార్టీకి మైలేజ్ తెచ్చే ప్రయత్నంతో హరీశ్ రావు త్వరలోనే నుంచి పాదయాత్ర చేస్తారనే ప్రచారం ఊపందుకుంది.ఆయన కొంత కాలంగా సోషల్ మీడియా ద్వారా సంగమే శ్వర,బసవేశ్వర ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలని డిమాండ్

మిగతా 2లో...

### ఉప ఎన్నికల ఆశలు

- ముందే టిక్కెట్లు ప్రకటిస్తున్న కేసీఆర్!
- సుప్రీం స్పందనతో బీఆర్ఎస్‌లో ఆశలు
- ఎలాగైనా అనర్హత వేటు తప్పదని బీఆర్ఎస్ పెద్దల అలర్ట్
- స్టే.ఘనపూర్ అభ్యర్థిని ప్రకటించిన కేసీఆర్
- జగిత్యాల బాధ్యతలు తీసుకున్న కవిత



2లో

## రేవంతూ అంతేనా..? ఓటమి తప్పదా?

- కేసీఆర్ తోవలోనే నిర్ణయాలు
- క్యాబినెట్ విస్తరణకు వెనుకంజ
- ముఖ్యమైన శాఖలు చేతిలోనే
- పార్టీ కోసం శ్రమించిన వాళ్లలో ఖేదం
- అనూహ్య నిర్ణయాలు ఆపై దిద్దుబాటు



**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
దసరా వెళ్ళిపోయింది. దీపావళి క్రిస్మస్ సంక్రాంతి కూడావెళ్లి పోయాయి. తెలంగాణల కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి ఏడాదిన్నర అవుతోంది. అయినా తెలంగాణ క్యాబినెట్ విస్త-రణ మాత్రం ఎప్పుడు జరుగుతుందో ? ఎవరికీ తెలియడం లేదు. రాష్ట్రంలోఅత్యంత కీలకమైన హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాలకు అసలు మంత్రివ-ర్గంలో స్థానం లేదు మరోవైపు పరిపాలనలో ఎంతో ముఖ్యమైన హెూమ్, విద్య, మున్సిపల్ మునిసిపల్ కార్మిక శాఖలమంత్రులు కూడా లేరు.పరిపాలనలో ఏమాత్రం గత అనుభవం లేని రేవంత్ రెడ్డి నేరుగా ముఖ్యమంత్రి ఐపోయారు. పైగా కీలక శాఖలు అన్ని ఆయన తన వద్దే ఉంచుకున్నారు. ఇవన్నీ పలువిమర్శలకు కారణమవుతుంది ఇప్పటికే మూసీ, హైడ్రా నిర్ణయాలు ఆలోచించి చేయాల్సిన ప్రభుత్వం ముందు నిర్ణయాలు ప్రకటించి తర్వాత విమర్శలు రావడంతో దిద్దుబాటు చర్యలకు దిగుతూ ఉండటం రేవంత్ రెడ్డి అనుభవా రాహిత్యాన్ని బయట పెట్టిందన్న విమర్శలువిన్పిస్తున్న నేపథ్యం.

**పార్టీ కోసం పని చేసిన వాళ్లెక్కడ?**

పదేళ్ల పోరాటం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది రేవంత్ రెడ్డి పార్టీ కోసం పనిచేసిన వాళ్లకు పదవులు ఇచ్చి జోష్ తీసుకురావల్సిన అవసరం ఉంది. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా నిస్సహాయస్థితిలో ఉన్నట్టు కనిపిస్తోందని వ్యాఖ్యలు వినిపిస్తున్న పరిస్థితి. కేసీఆర్ రెండోసారి ముఖ్యమంత్రి ఐనప్పుడు కొన్ని నెలలపాటు అసలు మంత్రివర్గం లేకుండా పాలన సాగిస్తే తెలంగాణ జనాలు చిత్తుగా ఓడించారు.

**ఏడాదిన్నరపాటు మంత్రులు లేకుండా పాలన!**

ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏకంగా ఏడాదిన్నర పాటు కీలక శాఖలకు మంత్రులు లేకుండా పాలన చేస్తున్నారు. ఏడాదిన్నర

మిగతా 2లో...

# కాంగ్రెస్ కులాభిమానం!

### మరోసారి కులగణనకు సర్కారు నిర్ణయం

- సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం
- 16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- మీడియాకు వివరించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీ లకు 42శాతం రిజర్వే షన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మా నం చేయనుంది. శాస నసభలో బిల్లు ఆమో దం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయిం చాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభు త్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్ల మెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీ యపరంగా కుట్రలు చేస్తే

మిగతా 2లో...



## బడ్జెట్‌పై బాబు సమీక్ష

- ఈ ఏడాది నుంచే సూపర్ సిక్స్ అమలుకు కసరత్తు

**అమరావతి- నీలగిరివార్త :**
వార్షిక బడ్జెట్‌పై ఇఎం చంద్రబాబు కసరత్తు మొదలు పెట్టారు. ఆయా శాఖలకు కేటా యింపులు, ఆదాయం, వ్యయాలపై మదింపు చేపట్టారు. ఈనెల 28న ఉభయ సభల్లో 2025-26 వార్షిక బ్జడెట్ ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవు తోంది. 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటంతో

మిగతా 2లో...

# లోకల్ బాడీ పోరు లేటే!

### స్థానిక సంస్థల ఎన్నికలపై సర్కారు తర్జనభర్జన

- స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం
- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కాన రావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తా మని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలం గాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతు న్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహి స్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కం ట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష

మిగతా 2లో...



సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.



## నోటాకు నేతలు నో!

- స్థానిక ఎన్నికల్లో నోటా చేర్చేందుకు ఈసీ యత్నం
- నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఈసీ
- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఈసీ
- రాజకీయ పార్టీలతో భేటీ.. కుదరని ఏకాభిప్రాయం

2లో



## బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం

- బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే
- మేధోమథన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎవరైనా బీసీ జాతుల గొంతుమీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా.. మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలంగాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమథన సదస్సు నిర్వ హించారు. -పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

మిగతా 2లో...

# సోమరులను చేస్తున్నారు!

- కష్టపడకుండానే డబ్బులు వస్తే.. పనిచేస్తారా అంటూ ప్రశ్నల వర్షం
- రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోం దని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా

మిగతా 2లో...

## హెూంగార్డులకు జీతాలివ్వకపోడం సిగ్గుచేటు



- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు
- కాంగ్రెస్ పాలన తీరుపై తీవ్రంగా విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
చిన్నజీతాలతో జీవితాలు నెట్టుకొచ్చే వారికి 12 రోజులు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలం గాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హెూంగార్డులకు 12 రోజులు గడస్తు న్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచే టని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధా రపడి జీవిస్తున్న హెూంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశా రు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ

మిగతా 2లో...



# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

- మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

న్యూఢిల్లీ- నీలగిరివార్త : ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షనల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేర-ుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

# లోకల్ బాడీ పోరు లేటే!

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది. ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# సోమరులను చేస్తున్నారు!

మొదటిపేజీ తరువాయి..

రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

# హోంగార్డులకు జీతాలివ్వకపోడం సిగ్గుచేటు

మొదటిపేజీ తరువాయి..

ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హోంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జీహెచ్ఎంసీ కార్మికులు చేస్తున్న సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జనసమితి మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అనుబంధ మునిసిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జీహెచ్ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, సత్యజిత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి శివకుమార్, టీజేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ లెక్కలు
# యాక్షన్ ప్లాన్ సిద్ధం!

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గ్రాండ్ విక్టరీ!
- కమలంపార్టీ పెద్దలకన్నుతెలంగాణ పైపడిందంటున్న పార్టీ నేతలు
- ఇందుకు మొదట తెలంగాణనే టార్గెట్ గా ఎంచుకొన్న బీజేపీ!
- తెలంగాణలోప్రస్తుతం కొనసాగుతు న్న ఎమ్మెల్సీ ఎన్నికల జోరు!
- తాజాగా సమావేశమైన లీడర్లు మూడుసీట్లలోవిజయానికివ్యూహం!
- ఢిల్లీలో అనుసరించిన వ్యూహాలనే తెలంగాణలో అమలుకు ప్రణాలిక!



**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గ్రాండ్ విక్టరీ కొట్టింది. దేశ రాజధానిలో జరిగిన ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీని కాషాయ పార్టీ మట్టికరిపించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత దేశ రాజధాని కాషాయ జెండా ఎగరడంతో నేతల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. గత రెండు పర్యాయాలు ఢిల్లీలో అధికారం కోసం కమలం పార్టీ ప్రయత్నించినా సాధ్యపడలేదు. కానీ ఈసారి మాత్రం బీజేపీ స్ట్రాటజీ సక్సెస్ అయ్యింది. ఢిల్లీలో ఎలాగైనా జెండా పాతాలనే కమలం పార్టీ నేతల కల సాకారమైంది. ఇప్పుడు కాషాయ పార్టీలో సరికొత్త చర్చ జరుగుతోందట.వాట్ నెక్ట్స్ అని కమలనాథులు లెక్కలు వేస్తున్న నేపథ్యం. కమలం పార్టీ పెద్దల కన్ను తెలంగాణ పైపడిందంటున్న పార్టీ నేతలు అంతేకాదు కమలంపార్టీ పెద్దల కన్ను తెలంగాణపై పడిందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర పెద్దలు దిశానిర్దేశం కూడా చేసినట్టు ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం కొన సాగుతు న్న ఎమ్మెల్సీ ఎన్నికల జోరు ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని కమలనాథులు జోరు పెంచారు. తాజాగా హైదరాబాద్‌లో సమావేశమైన లీడర్లు ఈసారి మూడు సీట్లలో విజయం సాధించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందుకోసం సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు ఎమ్మెల్సీ సీట్లను గెలుచుకోగలితే వచ్చే ఎన్నికల్లో అధికారానికి మరింత దగ్గర కావొచ్చని భావిస్తున్నారట. ప్రస్తుతం దేశమంతా తమ పార్టీని విస్తరించిన కమలం పార్టీ కేవలం దక్షిణాదిలో అధికారంలో లేదు. తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడులో అధికారంలోని రావాలని లెక్కలు వేసుకుంటోంది. ఇందుకు మొదట తెలంగాణనే టార్గెట్ గా ఎంచుకొన్న బీజేపీ! ఇందుకోసం మొదట తెలంగాణనే ఎంచుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో అధికారం నిలబెట్టుకున్న కమలం పార్టీ రానున్న రోజుల్లో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లో జెండా పాతేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఆయన చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. తెలంగాణలో ఎన్నికలకు మరో నాలుగేళ్ల సమయం ఉంది. ఆ లోపు పార్టీని మరింత విస్తరించే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో కమలం పార్టీకి 8 మంది ఎంపీలు ఉన్నారు.మరో 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంసాధిస్తే అటుమండలిలోనూ బీజేపీకి బలం పెరుగుతుంది. కాబట్టి ఈ సారి ఎలాగైనా మండలిని దక్కించుకోవాలని పార్టీ నేతలు అంచనాలువేస్తున్నట్లు సమాచారం. తాజాగా సమావేశమైన లీడర్లు ప్రస్తుతం ఢిల్లీలో గెలిచిన ఊపులో ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్న పరిస్థితి ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తన ప్రభావాన్ని కోల్పోతుందని ఆ స్థానాన్ని తాము భర్తీ చేస్తే అధికారానికి దగ్గరయ్యే అవకాశం ఉన్నట్లుగా పార్టీలో అంతర్గతంగా చర్చజరుగుతోందని తెలుస్తోంది రాష్ట్రంలో ఏడాదిలోపే సీఎం రేవంత్ రెడ్డి ప్రజల్లో విశ్వాసం కోల్పోయారనిఈఅవకాశాన్నిచక్కగా వినియోగించుకుని తెలంగాణలో జెండాపాతాలని బీజేపీ నేతలు లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఢిల్లీలో వ్యూహాలే తెలంగాణలోనూ.. మొత్తంగా ఢిల్లీలో అనుసరించిన వ్యూహాలను తెలంగాణలోనూ అమలు చేస్తే అధికారం మరింత సులువు అవుతుందని కాషాయ పెద్దలు లెక్కలు వేసుకుంటున్నట్టు తెలిసింది. ఎన్నికలకు ఎక్కువ సమయం ఉండటంతో పదునైన వ్యూహాలతో ముందుకు పోవాలని రాష్ట్ర నేతలకు కేంద్ర పెద్దలు సూచించనట్టు సమాచారం. చూడాలి మరి కమలం పార్టీ పెద్దల ఆదేశాలను పాటిస్తూ రాష్ట్ర బీజేపీ నేతలు ఎలా ముందుకు సాగుతారో!

# ఉప ఎన్నికల ఆశలు

- ముందే టిక్కెట్లు ప్రకటిస్తున్న కేసీఆర్!
- సుప్రీం స్పందనతో బీఆర్ఎస్‌లో ఆశలు
- ఎలాగైనా అనర్హత వేటు తప్పదని బీఆర్ఎస్ పెద్దల అలర్ట్
- స్టేషన్ ఘన పూర్ పార్టీ అభ్యర్థిని ప్రకటించిన కేసీఆర్
- జగిత్యాల బాధ్యతలు తీసుకున్న కవిత

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఇప్పుడు పార్టీ కార్యకర్తలకు కాస్త యాక్సెస్ ఇస్తున్నారు. వారానికో రోజు అయిన కొంతమందికి సమయం ఇస్తున్నారు. మెల్లగా ఆయన జనంలోకి వస్తున్నారని అనుకోవచ్చు. ముందుగా ఆయన దగ్గరకే జనాన్ని పిలిపించుకుంటున్నారు. తర్వాత ఆయన జనంలోకి రావొచ్చు. అయితే కేసీఆర్ ఇప్పుడు ఇలా బయటకు రావడానికి కారణం ఉపఎన్నికలపై పెట్టుకుంటున్న ఆశలే.

**సుప్రీం స్పందనతో బీఆర్ఎస్‌లో అశలు**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు విషయంలో బీఆర్ఎస్ రెండు పిటిషన్లు సుప్రీంకోర్టులో వేసింది. రెండింటిలోనూ సుప్రీంకోర్టు అసెంబ్లీ కార్యదర్శిపై అసహనం వ్యక్తం చేసింది. సరైన సమ-యంలో నిర్ణయం తీసుకుంటామని అసెంబ్లీ కార్యదర్శి చెబుతున్నారు. కానీ ఆ సమయం ఎంతో చెప్పాలని సుప్రీంకోర్టు పట్టుబడుతుంది. మీరు చెప్పకపోతే మేమే చెబుతామని గత విచారణలో చెప్పడంతో ఇవాళ కాకపోతే రేపైనా అనర్హత వేటు పడుతుందని బీఆర్ఎస్ పెద్దలు అలర్ట్ అయ్యారు. అందుకే కేసీఆర్ ఉపఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్న చోట్ల అంటే పార్టీ ఫిరాయింపులు చోటు చేసుకున్న చోట కార్యకలాపాలను యాక్టివ్ చేస్తున్నారు.

**స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థిని ప్రకటించిన కేసీఆర్**

స్టేషన్ ఘన్ పూర్ లో ఉపఎన్నికలు వస్తాయని అభ్యర్థిగా రాజయ్య పోటీ చేస్తారని గెలుస్తారని కేసీఆర్ ప్రకటించారు. ఘన్‌పూర్ నుంచి కొంత మంది నేతల్ని రాజయ్య పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా ఫామ్ హౌస్ లో కేసీఆర్ వారితో మాట్లాడారు. రాజయ్యకే టిక్కెట్ ప్రకటించారు. గత ఎన్నికల్లో రాజయ్యకు టిక్కెట్ నిరాకరించి కడియం శ్రీహరికి టిక్కెట్ ఇచ్చారు. రాజయ్య ఎన్నికలు అయిపోయిన తర్వాత బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరే ప్రయత్నం చేశారు. కానీ ఆయనను చేర్చుకునేందుకు కాంగ్రెస్ సిద్ధపడలేదు. కడియం శ్రీహరి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన చేర్చుకున్నారు. దీంతో రాజయ్య మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. స్టేషన్ ఘన్ పూర్ లో కడియం శ్రీహరిపై తీవ్ర విమర్శలు చేస్తూ రాజకీయం చేస్తున్నారు. గతంలో రాజయ్య కేసీఆర్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా చేశారు.ఐతే ఆయనపై ఆరోపణలు రావడంతో అనూహ్యంగా బర్తరఫ్ చేశ-ారు. అయినా తర్వాత ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చారు. 2023లో మాత్రమే టిక్కెట్ నిరాకరించారు.



**జగిత్యాల బాధ్యతలు తీసుకున్న కవిత**

మరో వైపు జగిత్యాలలో ఉపఎన్నికలు వస్తాయని కవిత అక్కడ పార్టీ కార్యక్రమాలను యాక్టివ్ చేశారు. అత్యంత నమ్మకంగా సంజయ్ కుమార్ కు చాన్స్ ఇచ్చి గెలిపిస్తే ఆయన కాంగ్రెస్ లో చేరడాన్ని కవిత సహించలేక పోతున్నారు. ఉపఎన్నికలు వస్తే ఆయనను ఓడించాలని టార్గెట్ పెట్టుకుని ఇప్పటికే రాజకీయ కార్యకలాపాలు ఉధృతం చేస్తున్నారు. ఇతర నియోజకవర్గాల్లోనూ యాక్టివ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం ఉపఎన్నికలు రావని స్పీకర్ ను సుప్రీంకోర్టు ఆదేశించదని నమ్ముతున్నారు.

# నోటాకు నేతలు నో!

- స్థానిక ఎన్నికల్లో నోటా చేర్చేందుకు ఈసీ యత్నం
- నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఈసీ
- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఈసీ
- రాజకీయ పార్టీలతో భేటీ.. కుదరని ఏకాభిప్రాయం



**హైదరాబాద్- నీలగిరివార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశంపై రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు. తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలపై రాజకీయ పార్టీలు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది. నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే రీ ఎలక్షన్ కరెక్ట్ కాదని సీపీఎం చెప్పింది.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టీడీపీ చెప్పగా సింగిల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహ-ారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానం ను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

# బీఆర్ఎస్ యాక్షన్ ప్లాన్ షురూ!

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. పాదయాత్ర కూడా సంగమేశ్వరం నుంచి ప్రారంభిస్తారని తెలుస్తోంది. వారం పాటూ 130 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తారని టాక్ వినిపిస్తోంది. అలాగే రోజుకో గ్రామంలో సభ కూడా పెడతారని అంటున్నారు. అలాగే పాదయాత్ర తర్వాత ఓ భారీ బహిరంగ సభతో క్లోజింగ్ అదిరిపోయేలా ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. సెటైర్లు వేయడంలో **హరీశ్ ఫస్ట్.**

**క్యాడర్‌లో ఉత్సాహం నింపే వ్యూహం**

ఇలాంటివి చెయ్యడం హరీశ్ రావుకి చాలా తేలిక.ఆయన మొదటి నుంచి గ్రౌండ్‌లోనే ఉంటారు. నిరంతరం ప్రజలతో కనెక్టివిటీ కలిగివుంటారు. అందువల్ల పాదయాత్ర చెయ్యడం ద్వారా పార్టీకి మైలేజ్ పెంచుతారు అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని ప్రచారం ఊపందుకొంది పైగా హరీశ్ కి చక్కగా మాట్లాడటం తెలుసు. సెటైర్లు వెయ్యడం తెలుసు. అందువల్లక్యాడర్‌లోమళ్లీ ఉత్సాహం తెచ్చేందుకు వీలవుతుంది.

పాదయాత్రలో కేసీఆర్ కూడా!

ఈ పాదయాత్రలో హరీశ్‌రావుతో మధ్యలో అధినేత కేసీఆర్ కూడా కలుస్తారని తెలుస్తోంది. కేసీఆర్ ఈ మధ్యే ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో మాట్లాడుతూ త్వ-రలోనే బహిరంగ సభ ఒకటి పెడుతున్నట్లు తెలిపారు. ఆ సభ ఈ నెలలోనే ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. గజ్వేల్ సభ కోసం స్థల ఎంపిక కూడా జరుగుతోందని అంటున్నారు. అటు హరీశ్ రావు పాదయాత్ర ప్రారంభిస్తే, ఇటు సభకూడా జరిగితే ఒక్కసారిగా ప్రతిపక్ష పార్టీగా గులాబీలో జోరు పెరుగుతుంది.ఇదే ఆ పార్టీ వ్యూహంగా ఉంది.

రాష్ట్ర అధ్యక్షుణ్ని ప్రకటించి ఎన్నికలకు రెడీ అవ్వాలని బీజేపీ ప్లాన్

ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణ లో బీజేపీ స్పీడ్ పెంచింది.త్వరలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుణ్ని ప్రకటించి ఎన్నికలకు ఇప్పటి నుంచే రెడీ అవ్వాలని ప్లాన్ చేస్తోంది. మధ్యలో జమిలి ఎన్నికలు వస్తే అప్పటికే పార్టీని క్షేత్రస్థాయిలో రెడీగా ఉంచాలని కమలనాథులు రెడీ అవుతున్నారు. బీజేపీ పుంజుకుంటే అది బీఆర్ఎస్‌కి పెద్ద సమస్యే. ఎందుకంటే అధికార పార్టీకి వచ్చే ఓట్లు చీలిపోవు. కానీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీలిపోగలవు. అప్పుడు కాంగ్రెస్ లాభపడే అవకాశాలు ఉంటాయి. ఇదే ఇప్పుడు కారు పార్టీలో కలవరం కలిగిస్తోంది. అందుకే ప్రతిపక్ష స్పేస్‌ని పూర్తిగా తామే పొందేలా బీఆర్ఎస్ రెడీ అవుతోంది.

# వీహెచ్‌కు 'పెద్ద'పీట!

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చేలా కసరత్తు మొదలు పెట్టారు. ఇందులో సీనియర్ నేత వీహెచ్‌కు కీలక పదవి దక్కేవ అవకాశాలు ఉన్నాయి. వీహెచ్ రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి లోక్‌సభకు పోటీ చేయాలని కూడా అనుకున్నారు. సామాజిక, క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో ఆయనకు అవకాశం రాలేదు. ఇప్పుడు హైకమాండ్ అండతో కీలక పదవి దక్కేవ అవకాశం ఉంది.

**మండలి చైర్మన్ పదవి వీహెచ్‌కు ఇవ్వాలనే ఆలోచన!**

శాసన మండలి చైర్మన్ పదవి వీహెచ్‌కు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారని సమాచారం. రెండు నెలల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఒకటి వీహెచ్‌కు ఇవ్వంతోపాటు ఆయనకు మండలి చైర్మన్ పదవి ఇస్తారని తెలుస్తోంది. వీహెచ్ గతంలో బీసీ కమీషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఈసారి కూడా అదే పదవి ఇవ్వాలని భావించారు. కానీ, దానికి వీహెచ్ నిరాకరించారు. దీంతో నిరంజన్‌కు ఆ పదవి ఖాయమైంది. అసెంబ్లీ స్పీకర్‌గా దళిత ఎమ్మెల్యే ప్రసాద్‌కుమార్ ఉన్నారు.ఈ నేపథ్యం లో మండలి చైర్మన్ పదవి బీసీ అయిన వీహెచ్‌కు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంపై ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది.

**కాంగ్రెస్ ఓబీసీ విభాగం జాతీయ చైర్మన్‌గా కూడా..**

వీహెచ్‌ను మండలి చైర్మన్‌గా నియమించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ చైర్మన్‌గా కూడా నియమిస్తారని తెలుస్తోంది. తెలంగాణలో కుల గణన తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బీసీ నేతలకు పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు సీఎం. వీహెచ్‌తోపాటు పలువురు బీసీ నేతలకు పార్టీ పదవులు ఇస్తారని సమాచారం.

# రేవంతూ అంతేనా..? ఓటమి తప్పదా?

మొదటిపేజీ తరువాయి..

పాటు ఆరుగురు మంత్రి పదవి హోదాను కోల్పోయినట్టు అయింది.దీంతో కాంగ్రెస్ శ్రేణులలో తీవ్ర నిరాశా నిస్పృహలు వ్యక్తం అవుతున్నాయి. కేసీఆర్ ఎలాంటి తప్పు చేశాడో? ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అలాంటి తప్పు చేస్తూ ఓడిపోబోతున్నాడా? అనే చర్చలు తెలంగాణ రాజకీయ శ్రేణులలో వినిపిస్తున్న పరిస్థితుల్లో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిస్తాడా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా తయారైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# కాంగ్రెస్ కులాభిమానం!

మొదటిపేజీ తరువాయి..

తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరో సారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలాలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి అన్నారు.

# బడ్జెట్‌పై బాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

వార్షిక బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్షించారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్టు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కార్‌కు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.

# బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు. ఉమ్మడి ఏపీ నుంచి కూడా బీసీలపై జరిగిన ఆర్థిక దోపిడి అంశాన్ని చర్చకు తీసుకోవాలని.. బీసీలకు జరిగిన అన్యాయన్ని అన్ని రంగాల్లో లెక్కలు తీస్కొని ప్రజలకు వివరించాలని కోరారు. బీసీలకు సీట్లు పార్టీలు వేసే బిచ్చమ్ అని.. అదే రిజర్వేషన్స్ మాత్రం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి.. ఆ దిశగా మనం ప్రణాళిక రచించాలి.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైండ్ బ్లాక్ అయ్యే రిజల్ట్స్ ఉండాలని బీసీలకు మల్లన్న పిలుపునిచ్చారు. బీసీల కోసం గొంతెత్తి నాకు పార్టీ నోటీసులు ఇస్తే.. ఈ సభ నాకు మద్దతుగా నిలిచిందని ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్స్ సాధించడమే మా అందరి అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పుడున్నది గత తెలంగాణ కాదు.. ఎడ్డి తెలంగాణ కాదు.. చైతన్యం ఉన్న తెలంగాణ.. బీసీలు చైత్యంతో ఉన్నారని అన్నారు. జిల్లా, గ్రామీణ ప్రాంతంలో బీసీలు చర్చ పెట్టాలని.. తీన్మార్ మల్లన్న టీంలో ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో జనాభా లెక్కలు తీస్తామని.. ఆ లెక్కలను గ్రామ పంచాయతీ దగ్గర అతికిస్తామని పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక  మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు  గురువారం 13-2-2025





## రాయవరంలో దొంగగా అనుమానించి పోలీసులకు అప్పగించిన స్థానికులు



**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 12, నీలగిరి వార్త :**
మండలం లోని రాయవరం గ్రామంలో, చెడ్డి కట్టుకొని, బట్టలు లేకుండా, హిం దీ మాట్లాడుతూ ఉన్న వ్యక్తి తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఇండ్లలోకి జొరబడటానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన వైనం బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయవరం గ్రామం నందు సుమారు నాలుగు గంటల సమయంలో ఎస్సీ కాలనీ శివారు ప్రాంతంలో ఉన్న ఇళ్ల లోకి ప్రవేశించడానికి ప్రయత్నం చేస్తూ బట్టలు లేకుండా కేవలం నిక్కర్ మాత్రమే వేసుకొని ఉండడంతో గమనించిన స్థానికులు పట్టుకొని అడుగగా తెలియని భాష మాట్లాడుతూ ఉండడంతో దొంగ అనుకొని భయభ్రాంతులకు గురైన స్థానికులు దొంగను పట్టుకొని బంధించి మార్కాపురం గ్రామీణ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి దొంగను రూరల్ స్టేషన్ కు తీసుకుని వెళ్లి దర్యాప్తు చేపట్టారు.

## కంది పంటను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 12,నీలగిరి వార్త :**
బుధువారం మండలంలోని గజ్జలకొండ, బోడపాడు గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కంది పంటను పరిశీలించారు. తదుపరి గజ్జలకొండ, బోడపాడు గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి, కంది పంటలో కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కందులలో తేమ 12 శాతం లోపు ఉండాలని, ఇతర గింజలు ఒక శాతం లోపు ఉండేలా చూసుకోవాలని, గింజలు రంగు మారకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం రైతుసేవాకేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి, ఫార్మర్ రిజిస్ట్రీ యందు ప్రతీ రైతు నమోదు చేపించుకోవలని తెలిపారు. దానికి రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ, బోడపాడు రైతుసేవాకేంద్రాల సిబ్బంది నవీన్, పావనేశ్వరి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో నేషనల్స్‌కు సెలెక్ట్ అయిన కమలా విద్యార్థులు



**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 12, నీలగిరి వార్త :**
ఫిబ్రవరి 9 వ తేదీన విజయవాడలో జరిగిన 22వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో కమలా హైస్కూల్ (సీ బీఎస్ ఈ )మార్కాపురం నందు చదువుచున్న ఎనిమిది మంది బాలబాలికలకు వివిధ కేటగిరీలలో గోల్డ్, సిల్వర్ మరియు బ్రాంజ్ పథకాలు సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజాన్ ఒక ప్రకటన లో తెలిపారు. . అందులో ఎస్ కే . ఆశిఫ్, పి కుషాల్ ఇద్దరు విద్యార్థులు హైదారాబాద్ లో జరుగు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకావడం జరిగిందన్నారు. వివిధ విబాగాలలో పథకాలు సాధించిన వారిలో ఎస్ కే . అశిఫ్ ,పి . కుషాల్, జే . కార్తికేయ, ఆర్ రాకేష్, టి సుశాంత్ రాజాన్, ఎస్ కే . అఫాన్ జకి, పి సహస్ర, ఎం అనీష్ లు ఉన్నారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ .పి. పవన్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్ పి.సింధుజ , ప్రిన్సిపాల్ డాఎస్వరూప్ రంజన్, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించారు.

## రాష్ట్రంలో వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ స్థానికంగా సంక్షేమ భవన్ నిర్మాణ సాధనే లక్ష్యంగా యువకులు ముందుండి పోరాడాలి



**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 ఫిబ్రవరి)**
ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రధాన పోస్ట్ ఆఫీసుకు ఎదురుగా ఉన్న వాల్మీకి సంక్షేమ భవన్ ఆవరణలో వాల్మీకి సీనియర్ నాయకుడు నారాయణ అధ్యక్షతన వాల్మీకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి,పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన ఈ సమావేశంలో నాయకులు కొండయ్య, రామకృష్ణ, మల్లయ్య, పుండుకుర రంగన్న,కౌన్సిలర్ దయాసాగర్ లు మాట్లాడుతూ... రాష్ట్రంలో వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ మరియు స్థానికంగా ఎమ్మిగనూరులో వాల్మీకి సంక్షేమ భవన్ నిర్మాణ సాధనకై వాల్మీకి యువకులు ఐక్యంగా ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు జగ్గాపురం ఉరుకుందు, నామాల శ్రీరాములు, లక్ష్మన్న,ఎల్ఐసి రంగస్వామి, రాజు,రామంజి, వెంకటేష్, బజారి ,తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పుతున్న మతోన్మాద సంస్కృతికి సంకేతమే రంగరాజన్ పై దాడి

**కూకట్ పల్లి ఫిబ్రవరి 12 నీలగిరి వార్త**
మొయినాబాద్ మండలంలోనీ చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ పై ఫిబ్రవరి ఏడవ తేదీ శుక్రవారం కొందరు వ్యక్తులు దాడి చేశారు. తమని తాము శ్రీరాముని వంశానికి చెందినవారమని చెప్పుకున్న వారు, రామరాజ్య స్థాపన కోసం మాకు ఆర్థికంగా సహాయం చేయాలని, మేము ఏర్పాటు చేసుకున్న శ్రీరామ సైన్యంలోకి ఇక్ష్వాకు వంశస్తులను ఎంపిక చేసి రిక్రూట్ చేయించాలని రంగరాజన్ ని డిమాండ్ చేసి, దానికి ఆయన నిరాకరించినందుకు ఆయనపై భౌతిక దాడి చేశారు. ఈ దాడిని హిందుత్వ సంస్థలు, హిందుత్వ పార్టీ, వారి కోణంలో మాత్రమే ఆలోచించి స్పందించవచ్చు. కానీ చట్టము, రాజ్యాంగము, ప్రజాస్వామ్యం వంటి ఏ దృష్టితో చూసినా ఇది చాలా తీవ్రవాద స్వభావం కలిగిన, హేయమైన దాడి. తన మానాన తను రాజ్యాంగానికి లోబడి ఆలయాన్ని నిర్వహించుకుంటున్న పూజారి మీద ఇలా దాడి చేయటం అన్యాయం, అనాగరికం. ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఇంత బహిరంగంగా ఒక ప్రత్యేక యూనిఫాంలో వచ్చిన ప్రైవేటు సైన్యం నగరంలో తిరుగుతూ కొన్ని గంటలపాటు రద్దీగా ఉండే ఒక ఆలయ పూజారి స్వంత ఇంట్లోనే ఆయనను బంధించి, భౌతిక దాడి చేసి సులభంగా తిరిగి వెళ్ళిపోతున్నదంటే ఈ దేశము, రాష్ట్రము హిందూ మతోన్మాద వేషధారణతో తిరిగే మనుషులకు ఎంత స్వేచ్ఛ ఇచ్చిందో అర్థమవుతుంది. ఈ దాడి చేసినవారి వివరాల్లోకి వెళితే సభ్య సమాజం కలవరపడాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఈ దాడి చేసిన వీర రాఘవరెడ్డి "రామరాజ్యం" అంటూ ప్రైవేటు సైన్యంతో కూడిన సంస్థను స్థాపించి ఎప్పటికప్పుడు తన వీడియోల ద్వారానే పోలీసులకు సమాచారం ఇస్తూనే ఉన్నాడు. కేవలం సమాచారం మాత్రమే కాదు న్యాయవ్యవస్థకు, శాసన వ్యవస్థలకు, కలెక్టర్లకు, డీజీపీలకు మీ అధికారాన్ని బద్దలు కొడతామని ఆయన బహిరంగంగా సవాళ్లు విసురుతూనే ఉన్నాడు. అయినా పోలీసులు గానీ, ప్రభుత్వం గానీ అతనిపై ఈ విషయంలో చిన్న చర్య కూడా తీసుకోలేదు. అంతులేని రాజ్యాంగబద్ధ, రాజ్యాంగ రహిత అధికారాన్ని కలిగిన ఈ వ్యవస్థలే ఇన్నేళ్లపాటు ఇటువంటి వాళ్లకు భయపడి మమ్మల్ని కాదులే అని కళ్ళు, చెవులు మూసుకుంటుంటే, సమాజంలో అటువంటి వారి దాడికి గురవ్వగల మైనారిటీల, బలహీన వర్గాల పరిస్థితి ఏమిటి? ఈ వ్యవస్థలు నిజంగానే కళ్ళు మూసుకున్నాయా? లేక వారిని ప్రోత్సహించాయా? అనేదీ అనుమానాస్పదమే.

హిందూ రాజ్య పునస్థాపన కోసమే అంటూ ఇంతకాలం అనేక సంస్థలు సృష్టించిన భావజాల వాతావరణం, విశృంఖల వాతావరణం ఈరోజు ఇటువంటి సైన్యాలను తయారు చేశాయి. అదే ఉన్మాదం ఇవ్వాళ అదుపు తప్పి తన తోటి హిందూత్వ ప్రతినిధి పైననే దాడి చేసింది. ఇది పాత పురాణ కథలోని భస్మాసుర హస్తం లాగా మారిపోయింది. ఆ కథలో శివున్ని కాపాడటానికి మహావిష్ణువు వచ్చి ఉండవచ్చు. ఇప్పటి సమాజంలో అలా ఎవరూ రారు. ఇటువంటి వాళ్ళ నుండి రక్షణ కోసం ఇంతకంటే పెద్ద ఉన్మాదిని ఆశ్రయించటం పరిష్కారం కాదు. ఒకే మతంలోని భిన్న శాఖలు, గుంపులు అనేక ప్రైవేట్ సైన్యాలను ఏర్పరచుకునే సంస్కృతి ఈ దేశంలో పెరుగుతున్నది. అందరినీ మింగేసి ఒకే ఒక కార్పొరేట్ ఉన్మాది చేతిలోనే దేశం నడవడం కూడా దీనికి పరిష్కారం కాదు. ప్రతి ఒక్కరూ వ్యక్తులుగా, సంస్థలుగా ప్రజాస్వామ్య సంస్కృతి, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండటమే పరిష్కారం.

భవిష్యత్తులో ఈ ఉన్మాద మతతత్వ భావజాలాల, సైన్యాల ఫాసిస్టు సంస్కృతి సమసి పోవాలి.రంగరాజన్ మీద జరిగిన దాడికి పాల్పడ్డ వ్యక్తులకు శిక్షలు పడేటట్లు చేయడమే కాదు, అందుకు వారిని ప్రేరేపిస్తున్న సామాజిక వాతావరణాన్ని కూడా ప్రభుత్వాలు నియంత్రించాలి.ఇవాళ దాడికి గురైన రంగరాజన్ మీద కనీసం రాష్ట్ర భవిష్యత్తు పరిధిలో చాలా బాధ్యత ఉంది. వారు, వారి లాంటి హిందూ ధర్మం సరైనదే అని నమ్మి ఆచరిస్తూ, బోధించేటువంటి వ్యక్తులు ఆ విషయాలను ఆధ్యాత్మికత రంగానికీ, పౌరుల వ్యక్తిగత విశ్వాసాలకూ పరిమితం చేసి, మిగతా సామాజిక జీవనంలో రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి



మాత్రమే వ్యవహరిస్తామని నిర్ణయించుకోవాలి. సమాజమూ అలాగే చేయాలని బోధించాలి. హిందూ ధర్మ రక్షణ పేరుమీద రాజ్యాంగ స్ఫూర్తికి, లౌకిక తత్వానికి, ప్రజాస్వామ్య, సౌభ్రాతృత్వ భావనలకు విరుద్ధంగా పనిచేసే సంస్థలతో సహజీవనం చేయకూడదని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాం.కనీసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలోనైనా ప్రభుత్వాలు రాజ్యాంగేతర పరిభాష మాట్లాడి, మత సామరస్య వాతావరణాన్ని దెబ్బతీసే, అది హిందూ మతం పేరు మీద చేసినా, మరే మతం పేరు మీద చేసినా, వారికోసం ప్రత్యేక చట్టాలు చేసి, వారిని కట్టడి చేయాలి. అని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు?

- విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని పి డి యస్ యూ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయింది అని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యా సంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతే కాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నూతన ముసాయిదాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను వైస్ ఛాన్సర్ గా నియమించి విశ్వవిద్యాలయాలలో హిందుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపుకోవడం కాకుండా అడ్డుకోవాలని వారు సూచించారు. ఫిబ్రవరి 13 నుండి 15 వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని,విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సతీష్ శ్రీకాంత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**ఏం ఈ ఓ సుదర్శన్ రెడ్డిని విధులు నుంచి తొలగించాలి**

**జాయింట్ కలెక్టర్ నవ్య వినతిపత్రం అంద చేసిన విద్యార్థి సంఘం నాయకులు**

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 ఫిబ్రవరి)**
నందవరం మండలంలో ఇష్టానుసారంగా విద్యార్థులు ను ఆటోల్లో, వ్యాన్లో తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ముఖ్యంగా రెయిన్బో పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆర్పీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్లు జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ప్రైవేట్ పాఠశాలలో సరైన అనుమతులు లేని వాహనాలు లో మరియు బయట వాహనాల లో విచ్చలవిడిగా విద్యార్థులను తరలిస్తునారు అని, ఈ విషయం పై చాలా సార్లు ఏం ఆర్ ఓ,ఏం ఈ ఓ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కే మద్దత్తు తెలుప్తున్నారు. ఇప్పటికి ఈరోజు వరకు కూడా విద్యార్థులను ఆటోల్లో, వ్యాన్లో తీసుకువెళ్తున్నారు అని విద్యార్థులకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి మండలం అధికారులు కారణం అవుతారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం జే సి నవ్య గారు సానుకూలంగా స్పందించి ప్రైవేట్ పాఠశాలపై మరియు ఏం ఈ ఓ పై కఠిన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థి సంఘాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు రమేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డెడికేటెడ్ కమీషన్ ఒక చిత్తు కాగితం

**నీల నాగరాజ్**

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
బీసీ డెడికేటెడ్ కమీషన్ నివేదిక ఒక తప్పుల తడక, అదొక చిత్తు కాగితం తో సమానమన్నారు. బీసీ కులగణన విషయంలో ప్రభుత్వానికి శాస్త్రీయత, అవగాహన లేకుండా, అధ్యయనం చేయకుండా ఒక తప్పును తప్పించుకోవడం కోసం తప్పుల మీద తప్పులు చేస్తుందని ఆరోపించారు. కమీషన్ 3 నెలల 6 రోజుల పాటు అధ్యయనం చేసి 50 పేజీల రిపోర్ట్ ఇచ్చింది అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చి మిగిలిన సీట్లను బీసీలకు ఇవ్వాలని పాత పాదిందే తప్ప కొత్తది ఏమీ చెప్పలేదన్నారు. బీసీలను రాజకీయంగా అణిచివేసేలా కుట్ర చేస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జీ లేదా రిటైర్డ్ జడ్జీతో కమిషన్ వేస్తేనే ప్రయోజన ఉంటుందన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల ప్లీనరీ సమావేశం






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల ప్లీనరీ సమావేశం సికింద్రాబాద్ నందు ఏప్రిల్ నెలలో జరుగు సమావేశమునకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ఉద్యమ కళాకారులు పాల్గొనగలరని కోరుచున్నామని తెలిపారు అలాగే జిల్లాల నుండి పాల్గొనే కళాకారులు మార్చి నెలలోపు తమ ఎంట్రీలను రాష్ట్ర కళాకారుల కన్వీనర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేయగలరని కోరుచున్నాము. దరాకాస్తులు ఉన్న వారిని క్లీనరీ సమావేశమునకు అనుమతిస్తారని తెలిపారు తెలంగాణ ఉద్యమకా రుల కళాకారుల పోస్ట్ కార్డు ఉద్యమం తేదీ 18 ఫిబ్రవరి నుండి 9 మార్చి వరకు కళాకారులందరూ గ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డ్ ద్వారా మన యొక్క హామీలను తెలియజేయగలరని కోరుచున్నాము. తెలంగాణ ఉద్యమకారుల కళాకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ అన్ని వర్గాలకీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల బంధువుగా మారాలని కోరుచున్నాము. 1.తెలంగాణ ఉద్యమకారుల కళాకారులను గుర్తించటానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలి.
2.ఉద్యమ కళాకారులకు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.
3.తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
4.అర్హులైనఉద్యమకళాకారులకు నెలకి 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి
5.సాంస్కృతిక సారదులుగా వెయ్యి మంది అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య కనపర్తి హనుమాండ్లు బొడ్డు నారాయణ గుమ్మడి రాజేశం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ కళాకారులు వెంపటి సంతోష్ కుమార్ వెదిరే రవి గౌడ్ మొగులోజి లక్ష్మీరాజం దొంగరి లక్ష్మీరాజం చిలుముల రమేష్ చారి మామిండ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు

**కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు..**

**వేములవాడ రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మెడ**







నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రూరల్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం చెక్కపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు హాజరై మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కెసిఆర్ పదేండ్ల పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని గడిచిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతులకు ఇచ్చే రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిఆర్ఎస్ బలాన్ని చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి ఏస తిరుపతి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గోవిందరాజుల స్వామి కళ్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ నియోజక వర్గంలోని చందుర్తి మండలం సనుగుల గ్రామంలో జరుగుతున్న శ్రీ గోవిందరాజుల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచులు కరుణాకర్ అంజి బాబు శత్రులాల్ పాక్స్ డైరెక్టర్ ఫూల్ సింగ్ రాజం శ్రీకాంత్ అంజయ్య నవీన్ చింటూ వరుణ్,మనోజ్ భాను నాగరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు కోసం పోరాటం చేసేది 1104 యూనియన్ కార్మిక సంఘం

**ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి ఎల్ ఎన్ రెడ్డి,జిల్లా యూనియన్ అధ్యక్షులు జంబిగ వేణు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 12:
తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లా యిస్ 1104 యూనియన్ స్థాపించబడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని యూనియన్ ఆఫీసులో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూని యన్ ఉత్సవాలను జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షులు జంబిగ వేణు,జిల్లా కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి ఎల్ ఎన్ రెడ్డి, డిస్కం కార్యవర్గసభ్యులు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1104 యూనియన్ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమా నికి పనిచేస్తుందన్నారు.ఈ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదని అనుబంధంగా కూడా పనిచేయదని తెలిపారు. కేవలం కార్మికుల యొక్క శ్రేయస్సుకై పోరాటం చేస్తుంద న్నారు.1104 యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు.75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో యూనియన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించ డం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాంపురం నాగేష్, కామారం శ్రీనివాస్,వరప్రసాద్, ప్రశాంత్,తూప్రాన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు చందు నాయక్,మెదక్ జిల్లా యూని యన్ సభ్యులు,మహిళా సభ్యులు




తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

**షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రక్తదాతకు హెల్మెట్..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 15 వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ మహమ్మద్ అలీ షబ్బీర్ తన జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే మహోన్నతమైన సంకల్పంతో 2023లో 186 యూనిట్లను, 2024లో 336 యూనిట్ల ను అందించడం జరిగిందని,ఈ సంవత్సరం 500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు,రక్తదానం చేసిన ప్రతి




రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006కు సంప్రదించాలని అన్నారు.
రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను, రక్తదానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాల,స్ఫూర్తి డిగ్రీ కళాశాల, తెలంగాణ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, సభ్యులు అంజల్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది.

# మీసేవ కేంద్రాల ద్వారా పౌరులకు ఉత్తమ సేవలు అందాలి : ఈ.డి.యం. సందీప్

**జిల్లాలో మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలనిర్వహణ**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 12:
మెదక్ జిల్లాలోని మీసేవ కేంద్రాలను బుధవారం ఈడియం సందీప్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,పౌరుల కు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగింద ని,పౌరులు దగ్గర అదనపు చార్జీలు వసూలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించ డం జరిగిందని అన్నారు. మీసేవ కేంద్ర సేవలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరించినట్లు చెప్పారు. కార్యాలయ సిబ్బంది శశికాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల గ్రామాల పర్యటన

**గ్రామ సమస్యలపై గ్రామాలలో పర్యటిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం మల్లయ్యపల్లి గ్రామంలో గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ఆదేశాల మేరకు గ్రామ సమస్యల పై మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గ్రామాల పర్యటనలో భాగంగా ఈ రోజు మల్లయ్యపల్లి గ్రామస్తులతో గ్రామ సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రైతు భరోసాపథకంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలో పైలెట్ ప్రాజెక్టున మా మల్లయ్యపల్లి గ్రామాన్ని ఎంచుకున్నందుకు గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు.
అలాగే గ్రామ ప్రధాన సమస్య అయినటువంటి స్కూల్ బిల్డింగ్, బతుకమ్మ మెట్లు, సీ.సీ రోడ్డు, మరియు మెటల్ రోడ్డు , పాత బోర్ డ్రిల్లింగ్, అలాగే కరెంటు పోల్స్ కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయ మాట్లాడుతూ అత్యవసరంగా నాలుగు విద్యుత్ స్తంభాలు అవసరమని తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన వంతు సహాయంగా నాలుగు విద్యుత్ స్తంభాలు తన సొంత డబ్బులతోఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మిగతా అన్ని గ్రామ సమస్యలు తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లిఎల్లారెడ్డి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి గ్రామ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని



హామీనిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, గ్రామ అద్యక్షులు గడ్డం అశోక్ మరియు గ్రామ పెద్దలు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి గారికి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు కురుమ సాయిబాబా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు గడ్డం అశోక్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వెంకటేశం, ఉప సర్పంచ్ బుచ్చయ్య, మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్, వెల్లుట్ల సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, అశోక్ రెడ్డి, రేపల్లేవాడ గ్రామ అధ్యక్షులు యాదయ్య, బోనగిరి అంజయ్య, మైసయ్య, రాజు, లక్ష్మణ్, బోనగిరి మైసయ్య, పోచయ్య, మహేష్, కామ మల్లేష్, గడ్డ రాములు, శివ్వయ్య, మల్లేశం, బుమ అనుషవ్వ, బుమ పర్వమ్మ, మనిగిరి అంజయ్య, బోనగిరి భాగ్యవ్వ, కోమటి శంకరవ్వ, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు నయీమ్ భాయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈరోజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు.

# ఆసమగ్ర కులగణన సర్వేతో బీసీలకు జరిగే నష్టాన్ని రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా పోరాడుదాం

**వేములవాడ పట్టణంలో త్వరలో జరుగనున్న బీసీ సదస్సును విజయవంతం చేద్దాం**

**ఉమ్మడి జిల్లా బిసి సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వేను స్వాగతిస్తున్నాము కానీ పారదర్శకంగా పటిష్ట వంతంగా సంపూర్ణంగా శాస్త్రీయంగా జరుగకపోవడం వలన బీసీలకు జరుగనున్న నష్టాన్ని బీసీ సంఘాలన్నీ ఏకమై రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా పోరాడే సమయం ఆసన్నమైనందున భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేద్దాం అని ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు. త్వరలో రాజకీయాలకు అతీతంగా వేములవాడలో జరుగనున్న బీసీ సదస్సును సమిష్టిగా విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే నివేదికలో గత ప్రభుత్వ హయంలో జరిపిన సర్వేలో కంటే ప్రస్తుత 5శాతం బీసీలు తగ్గారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీల జనాభ 51శాతం లెక్కన కోటి 85 లక్షలు ఉన్నారు.ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో బీసీల జనాభ 46 శాతం లెక్కన కోటి 60 లక్షలు ఉన్నారు.గతంలోని సర్వే కంటే ప్రస్తుత సర్వేలో బీసీలు పెరుగాల్సింది పోగా సుమారు 5 శాతం తగ్గడం విడ్డూరంగా ఉంది. ఇందు వల్ల సుమారు 21 లక్ష మంది బీసీలు తగ్గారు మొక్కుబడిగా నిర్లక్ష్యంతో సర్వే చేయడంతో పాటుగా సర్వే అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో ఇంటికి తాళాలు ఉండడం కొంత మంది ఉద్యోగ వ్యాపార వ్యవసాయ రిత్యా తదితర పనులపై వెళ్ళడం వల్ల కొంత మంది వలస పోవడం వలన మరి కొంత మంది సర్వే పైన అపనమ్మకంతో సమాచారాన్ని అందించక తిరస్కరించడం వల్ల ఇండ్లు లేనివారిని రోడ్ల పక్కన నివసించేవారినీ కవర్ చేయక పోవడం వలన సమగ్ర కుటుంబ కులగణన సర్వే అసంపూర్తిగా జరిగి అనుకున్న లక్ష్యాలను



సాధించలేక తప్పుల తడకగా మారింది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే నివేదికను అన్ని కులాలతోపాటుగా మేధావులు సామాజిక వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు, చిత్తశుద్ధితో ఆత్మశుద్దితో మల్లి రీసర్వే జరిపి బీసీలకు ద్రోహం తలపెట్టకుండా న్యాయం జరిగే విధంగా న్యాయ నిపుణుల పర్యవేక్షణలో సర్వే జరిపించాలని ప్రభుత్వాన్ని కోతుచున్నాము లేనియెడల బీసీల మహోద్యమం ఆరంభం అవుతుంది మరో తెలంగాణ ఉద్యమం తరహా పోరాటానికి బీసీ లంత సన్నద్ధం అవుతున్నారు. రాజ్యాధికారంలో ఏ కులాలు ఉంటే ఆయా కులాలకు అనుకూలంగా విధానాలు ఉండడం సరైంది కాదు. జనాభ ప్రతిపతికపై బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరుగాలి సమగ్ర కుటుంబ కులగణన సర్వే వలన బీసీలకు జరిగే అన్యాయాన్ని రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా ఎదుర్కొంధాం రాబోవు రోజుల్లో బీసీలు రాజ్యాధికారం సాధించు కొనుటకు గాను బీసీలు ఐక్యంగా ఉండి పొరటంకై ముందడుగు వేద్దాం. బీసీల ఐక్యతను చాటుదాం జనాభా ప్రాతిపదికపై బీసీల హక్కులను సాధించుకుందాము అన్నారు.

# శ్రీ గోవిందరాజుల స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజుల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు..

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం

**కుంచకూరి రాజయ్య 4వ వర్ధంతి**

**రాజయ్య ధర్మపత్ని కుమారులు భోజనం అందజేత**

**ఆత్మకు శాంతి చేకూరాలని దీవెనలు అందించిన వృద్ధులు**



దేవరకొండ ,నీలగిరి వార్త:
దేవరకొండ పట్టణంలోని బివిఎన్ఆర్ కాలనీకి చెందిన కీర్తిశేషులు కుంచకూరి రాజయ్య జ్ఞాపకార్థం నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధ ఆశ్రమం లో బుధవారం వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని కుమారులు అందించారు. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ కుంచకూరి రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. కుమారులు కుంచకూరి శ్రీనివాస్, రవికుమార్ లు మాట్లాడుతూ తన తండ్రి తమ నుండి దూరమైన ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నామని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేర్చడం కోసం కృషి చేస్తామని ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతికి వృద్ధులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి వృద్ధమాతలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**బ్లూసి సెంటర్ నందు కామాక్షి మెస్ అండ్ హొటల్ ను ప్రారంభించిన**

**డిఎస్పి రవి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
రుచికరమైన ఆహార పదార్థాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని, వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. బుధవారం నాడు బ్లూసి సెంటర్ లో కామాక్షి మెస్ అండ్ హొటల్ ను డిఎస్పి రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార పరంగా విస్తరిస్తుందని, వివిధ పనుల కోసం సూర్యాపేట కు వచ్చే వారి కోసం వెజ్ టిఫిన్స్ మరియు భోజనం రుచికరంగా అందజేసి, కస్టమర్లచే అభినందనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హొటల్ నిర్వాహకులు బానోతు నరేందర్ కామాక్షి దంపతులు డిఎస్పి రవిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బానోతు నరేందర్ మాట్లాడుతూ తమ హొటల్ నందు ఉదయం అన్ని వెరైటిల టిఫిన్స్, మధ్యాహ్నం శాఖాహార భోజనం, చపాతి, పరోటా, సాయంత్రం టిఫిన్స్ లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బానోతు నరేందర్ కామాక్షి దంపతులు, దేవ్లా నాయక్, బాలు నాయక్, లచ్చిరాం నాయక్, బండి శ్రీనివాస్ గౌడ్, నర్సింహ నాయక్, నాగరాజు, దీపు, కృష్ణ, అయోధ్య, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల నాగరాజు**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 12
మునగాల:మండలకేంద్రానికి చెందినఅమరోజు సోమయ్య గత కొద్దికాలం క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి దయా గుణ హృదయంతో మునగాల మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల నాగరాజు 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో తాటికొండ సురేష్ ,తంగెళ్ల బుచ్చిబాబు, వల్లోజు జానకి రాములు, సుంకరి సతీష్, మరియు సోమయ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కమలాపూర్ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**అభినందించి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించి**

**పార్టీ కండువా కప్పిన**

**ఎమ్మెల్యే బాలు నాయక్**




దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు అనుపటి లక్ష్మయ్య, నర్ర వెంకటయ్య, మాచర్ల శ్రీనివాస్,నర్ర శోభన్ బాబు తో పాటు 20 మంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి మల్లేపల్లి జీవన్ రెడ్డి,లీల రవికాంత్ రెడ్డి, టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు,మాజీ సర్పంచులు సత్యం,నరీయా నాయక్, కొర్ర శంకర్,మాజి ఎంపీటీసీ బిక్కు నాయక్,మాజీ ఉపసర్పంచ్ రేపని పద్మ యాదయ్య, సివర్ల మధు యాదవ్, కోటి యాదవ్, దుబ్బ చరణ్ ,నల్లగాసు నర్సింహా,వుల్లంకొండ కృష్ణ, రేపని శ్రీను, నర్రా కిషోర్, నల్లగాసు వినోదు,నర్ర విశ్వేశ్వర్, జాజాల ప్రశాంత్, కోట్ర శ్రీను,నల్ల పెద్దయ్య, గండికోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గండూరి క్రపాకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రారంభించిన లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్**

**దోసపాటి గోపాల్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
లయన్స్ ఐ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు నందు గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ మరియు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండూరి క్రపాకర్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరిక్షల అనంతరం కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 45 వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు ప్రజలకు అందుబాటులో వుండి నిత్యం పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నూకల వెంకటరెడ్డి, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, మీలా వంశి, వెంపటి శభరినాథ్, బండారు రాజా, కుమ్మరికుంట్ల లింగయ్య, భావ్ సింగ్, నూక వెంకటేశం గుప్త, మిర్యాల సుధాకర్, బెజగం ఫణి, వుల్లి రామాచారి, బొమ్మగాని సైదులు, ముద్ద భిక్షపతి, జానయ్య, మాశెట్టి శ్రీనివాసులు, గంట పవన్ ఆప్తమాలజిస్ట్, బాణాల వీరేంద్ర చారి, సందీప్, కార్తిక్, కళ్యాణ్, వేణు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాఅనాథ వృద్ధాశ్రమంలో యలమంచిలి ఆదిశేషసాయి జ్ఞాపకార్థం నాలుగు గదుల ప్రారంభోత్సవం

**ప్రారంభించిన తిరుమల తిరుపతి దేవస్థానం**

**బోర్డుమెంబర్: నన్నూరి నర్సిరెడ్డి**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 12
మునగాల: మండలపరిధిలోని ముకుందాపురంగ్రామంలో ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నాలుగు గదుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ శ్రీ నన్నూరి నర్సిరెడ్డి, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, లుహాజరై ప్రారంభించారు, ఈ సభా కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన, నిర్వహించారు, ముఖ్య అతిధులు నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ, కోదాడ పట్టణానికి చెందిన యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతుల కుమారుడు ఆదిశేషసాయి, జ్ఞాపకార్థం నాలుగుగదులు పది లక్షల రూపాయలతో సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టి ఈరోజు ఇందిరా అనాథ వృద్ధాశ్రమానికి అందించడం చాలా అభినందనీయ విషయమని,ఇందిరా అనాథ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నాగిరెడ్డి విజయమ్మ, ఎంతో సేవాభావంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి, ఎంతోమంది దాతలు సాయ సహకారాలతో ఈ యొక్క వృద్ధాశ్రమాన్ని నిర్వహించడం చాలాగొప్ప విషయమని వారన్నారు, మునుముందు మావంతుగా కూడా ఈయొక్క ఇందిరా అనాథ వృద్ధాశ్రమా నికి సాయసహకారాలు అందిస్తామనివారు తెలియజేశారు, ఈకార్యక్రమంలో కోదాడ డిఎస్పి మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, చెరుకుపల్లి వెంకటనరసయ్య, యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి, వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షురాలు గీత, సీనియర్ సిటిజన్ విద్యాసాగర్, మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి ప్రభాకర్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఆశ్రమ కోఆర్డినేటర్ జ్యోతి, కిన్నెర వెంకటేష్, షేక్ నాగుల్, వినోద్, సాయి, సీనియర్ సిటిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు వినియోగించుకోవాలి



**తాటి కోల్ గ్రామంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు**

**జోమెట్రీ బాక్సులు అందజేత**

**లయన్స్ క్లబ్ రీజియన్ ఆర్ సి ఆర్థిక**

**సహాయంతో పాఠశాల విద్యార్థులకు అందజేత**

**సూర్యాపేట రీజియన్ ఆర్ సి ని అభినందించిన**

**దేవరకొండ లయన్స్ క్లబ్ మిత్ర అధ్యక్షులు**

**కూరెళ్ళ కృష్ణమాచారి**

దేవరకొండ నీలగిరి వార్త
లయన్స్ క్లబ్ సేవలు గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల అభ్యున్నతితో పాటు సమాజంలోని పేదరిక నిర్మూలన కోసం లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 24 గంటలు ఆర్థిక సామాజిక విద్యా వైద్య సేవలు అందిస్తుందని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షులు కూరెళ్ల కృష్ణమాచారి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 320 ఈ రీజియన్ ఆర్ సి గుడి పూరి వెంకటేశ్వరరావు సహకారంతో తాటి కోల్ జిల్లా పరిషత్ హై ఉన్నత పాఠశాల లో దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సహకారంతో బుధవారం పాఠశాలలోని45 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు డిక్షనరీ స్కేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజియన్ టు చైర్మన్ గడ్డం ప్రదీప్ కుమార్, అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షుడు కూరేళ్ల కృష్ణమాచారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లయన్స్ క్లబ్ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మంచి విద్యను కొనసాగించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాకం మహేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ అంకం చంద్రమౌళి , సంధ్యారెడ్డి , చందూరు సేవ అధ్యక్షుడు సంగు జానయ్య , కోశాధికారి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు రీజియన్ ఆర్ సి గుడుపూరి వెంకటేశ్వరరావుని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించినారు.

## యాదాద్రి ఇన్ఫ్రా ఆధ్వర్యంలో బధిర విద్యార్థులకు అన్నం వితరణ




నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:
యాదాద్రి ఇన్ఫ్ర ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి సమీపంలో జోగ్య తండ వద్ద వున్న సాలిడర్ బదిరుల ఆశ్రమ పాఠశాలలో యాదాద్రి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మిరాకిల్స్ టీం అధ్యక్షులు జక్కా విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో బుధవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న 80 మంది విద్యార్థులకు రెండు పూటలా భోజన వసతి కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మిరాకిల్స్ టీం ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇకనుంచి మా కంపెనీ తరపున ప్రతినెల రెండు విడతలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు అవసరమయ్యే నోట్ పుస్తకాలు, దుప్పట్లు, యూనిఫాంలు కూడా అందజేస్తామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం మా కంపెనీకి ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో యాదాద్రి ఇన్ఫ్రా సభ్యులు రేణుక, సత్యనారాయణ, లక్ష్మయ్య, శ్రీనివాస్, నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ముగిసిన గోశాల ప్రారంభ ఉత్సవాలు



నీలగిరి వార్త, సూర్యాపేట:-
జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తున్న గోశాల ప్రారంభోత్సవ పూజలు బుధవారం ముగిశాయి. మూడో రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవాలయ గోశాల ఆవరణలో నిత్యార్చన, సంపూటిత శ్రీ సూక్త సహిత లక్ష్మి హోమం, సుదర్శన హోమం, శాంతిహోమం, ప్రాయశ్చిత హోమం, జయాది హోమం, మహ మంగళ పూర్ణాహుతి, వృషభ గోమాత కల్యాణం, మంగళహారతి, మంత్రపుష్పం, కలశ ఉద్వాసన, అపబ్రద స్నానం, మహా ఆశీర్వచనంతో పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మశ్రీ గుడూరి గోపీక్రిష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కర్నాటి రవి, ఆలయ అర్చకులు వలివేటి విశ్వేశ్వరశర్మ, గంగాధరశర్మలు పాల్గొన్నారు.

## మిట్టగడుపుల సాయమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 12
మునగాల: మునగాల మండల పరిధిలోని,నారాయణగూడెం గ్రామంలో మిట్టగడుపుల వీరబాబు నాయనమ్మ దిశాదినకర్మ యొక్క కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, హాజరు కావడం జరిగింది, కొన్ని రోజుల క్రితం మిట్టగడుపుల,వీరబాబు, యొక్క నాయనమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది,ఆకుటుంబానికి అన్నివిధాలుగా బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, హామీఇవ్వడం జరిగింది, ఈకార్యక్రమంలో, బి.ఆర్.ఎస్. పార్టీ కోదాడ నియోజకవర్గనాయకులు సుంకర అజయ్ కుమార్, బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు, గ్రామశాఖఅధ్యక్షులు సురగాని రాంబాబు గౌడ్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ, సోమిరెడ్డి వీరారెడ్డి,నాగిరెడ్డి, గడ్డం లింగయ్య, పుల్లయ్య,మంగయ్య, శ్రీనివాస్ రెడ్డి,లచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

## 75 వసంతాలు పూర్తి చేసుకున్న 1104 యూనియన్

**కార్మికుల సమస్యల సాధనకు సుదీర్ఘ 75**

**సంవత్సరాల సేవలు అందించిన 1104**

**కార్మిక సమస్యలే ధ్యేయంగా కార్మికుల పక్షాన**

**పోరాడిన యూనియన్**

**జెండా ఆవిష్కరించి కేకు కోసి సంబరాలు**

**కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసిన**

**దేవరకొండ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్**

**విద్యాసాగర్**

**బలమైన యూనియన్ గా 1104**

**డివిజన్ అధ్యక్షులు టి. జైపాల్ రెడ్డి**




దేవరకొండ నీలగిరి వార్త
విద్యుత్తు రంగ సంస్థలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కొరకై 1104 యూనియన్ పనిచేస్తుందని దేవరకొండ డివిజన్ అధ్యక్షులు టి. జైపాల్ రెడ్డి అన్నారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం పెద్ద ఎత్తున సంబరాలను నిర్వహించారు ఈ సందర్భంగా దేవరకొండ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్. విద్యాసాగర్ కేకు కట్ చేసి కార్మికులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 1104 డివిజన్ అధ్యక్షుడు టి. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు రంగ సంస్థలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంగా 12 -2 -1950 నాడు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 గుర్తింపు నెంబర్ తో స్థాపించబడిందని ఆయన తెలిపారు. నాటినుండి నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా స్వతంత్రంగా కార్మిక సమస్యలే ధ్యేయంగా కార్మిక పక్షాన పోరాడుతూ వారి హక్కుల సాధన కొరకు అనేక ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కార్మికుల పక్షాన నిలబడుతూ వాళ్లకు వెన్నంటి ఉంటూ గడిచిన 75 సంవత్సరాలుగా కార్మిక సేవలో నిమగ్నమైన విద్యుత్తు రంగ సంస్థలో సంఖ్యాపరంగా ఆనాటి నుండి ఈనాటి వరకు మెజార్టీ సంఖ్యగా గుర్తించబడుతూ కార్మికుల మన్ననలు పొందుతూ సంస్థ గుర్తింపు పొందుతూ వస్తుందని తెలిపారు. నేటితో సంస్థ ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తిచేసుకుని 76వ వసంతంలోకి అడిగిడుతున్న శుభ సందర్భంగా కార్మిక వ్యవస్థాపక దినోత్సవాన్ని విద్యుత్తు కార్మిక భవన్ మింట్ కాంపౌండ్ హైదరాబాద్ నందు రాష్ట్ర నాయకులు డిస్కం నాయకులు ప్రాంతీయ నాయకులు డివిజన్ నాయకులు ఇతర నాయకులు కార్యకర్తలు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని యూనియన్ జండా ఆవిష్కరణ చేసి కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని కార్మికులందరూ పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపాల్, సంజీవరెడ్డి, శంకర్ నాయక్ ,అనంతం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కైలాసం ,గడ్డం సైదులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

